# Nava Nirmana Deeksha – 2018

తేది:08.06.2018

రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న నవనిర్మాణ దీక్షల్లో భాగంగా ద్రావిడ విశ్వవిద్యాలయంలో నవనిర్మాణ దీక్ష-2018 ప్రతిజ్ఞ చేశారు. శుక్రవారం ఉదయం 10.15 గంటలకు వర్శిటీలోని ఎన్‌టిఆర్ విగ్రహానికి వర్శిటీ ఉపాధ్యక్షులు ఆచార్య ఇ.సత్యనారాయణ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వర్శిటీ ఉపాధ్యక్షులు ఆచార్య ఇ.సత్యానారాయణ మాట్లాడుతూ... 2022 సంవత్సరంలోపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలో 3 అగ్రగామి రాష్ట్రాలలో ఒకటిగా నిలవాలని, 2050లోపు ప్రపంచంలో అత్యుత్తన ప్రమాణాల రాష్ట్రం కావాలని, 2029లోపు దేశంలో అత్యుత్తమ రాష్ట్రం కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ప్రతిజ్ఞను ప్రతి ఒక్కరూ అనుకరించి ప్రతిజ్ఞ చేశారు. ఆంధ్రప్రదేవ్ రాష్ట్రాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అదేవిధంగా ద్రావిడ విశ్వవిద్యాలయ అభివృద్ధికి ప్రభుత్వ సహకారం, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారి సహకారం ఉందన్నారు. ప్రధానంగా ముఖ్యమంత్రి వర్శిటీ అభివృద్ధికి ప్రత్యేకంగా సహకారం అందిస్తున్నారని, కావున వర్శిటీ బోధన, బోధనేతర సిబ్బంది ఎన్‌టిఆర్ ఆశయ సాధనకు కష్టపడి పనిచేయాలని కోరారు. విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధిపథంలో నడిపేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. వర్శిటీ వినతి మేరకు బ్లాక్ గ్రాంటును పెంచడం, వన్‌టైమ్ క్యాపిటల్ గ్రాంటును మంజూరు చేయడంపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్శిటీ రెక్టార్ ఆచార్య జి.బాలసుబ్రమణియన్, వర్శిటీ రిజిస్ట్రార్ ఆచార్య బి.తిరుపతిరావు, బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.





